విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 4, ఏప్రిల్ 2024

రైతులను ఆదుకోలేని ప్రభుత్వాన్ని ఓడించాలి

నేరస్తులను కాపాడుతున్న జగన్..

టీడీపీ అధినేత చంద్రబాబు అవకాశవాది..

సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : గత ఖరీఫ్ లో జిల్లాలో 31 మండలాలు గాను 28 మండలాలు కరువు ప్రకటించడం జరిగిందని రైతాంగాన్ని ఆదుకోలేని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఓడించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ పిలుపునిచ్చారు. స్థానిక కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతుల మరణాలు, వలసలు, ఎండిపోతున్నటి పంటలను చూస్తూ కూడా ఆదుకోలేదన్నారు. కరువు సహాయక చర్యలు చేపట్టాలని ఉద్యమం చేస్తున్న వారిపై కేసులు పెట్టడం జరిగిందన్నారు. రబిలో 14 మండలాలు కరువుగా ప్రకటించిన జరిగిందన్నారు. నిన్నటి రోజున తాడిపత్రి, పెద్దవడుగూరు, కూడేరు మండలాలకు సంబంధించి చుక్కలూరు, ముచ్చుకోట, కూడేరు మండలాలకు సంబంధించిన రైతులు తమ పొలంలో ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. పిసిసి చీఫ్ షర్మిల రెడ్డి, డాక్టర్ సునీత, వివేకానంద రెడ్డిని హత్య చేసిన అవినాష్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి సిద్ధం సభలో ఏ విధంగా పాల్గొంటారని ప్రశ్నించడం జరిగిందన్నారు. వారి ప్రశ్నలకు సమాధానం చెప్పి ప్రజలను ఓటు అడగాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఇసుక, మద్యం, మట్టి, మాఫియా దోచుకుంటూ, ప్రజల పన్నులతో 10 శాతం అభివృద్ధి చేస్తూ 90 శాతం నిధులను దోపిడీ చేశారన్నారు. తెలుగుదేశం, బిజెపి పార్టీతో పొత్తు పెట్టుకోవడానికి చూస్తుంటే చంద్రబాబు నాయుడు అవకాశవాది అని పేర్కొన్నారు. 10 అసెంబ్లీ స్థానాలు 6 పార్లమెంట్ స్థానాలు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అవకాశవాదుల పార్టీ అయినటువంటి ఎన్డి ఏ పార్టీలను ఓడించాలన్నారు. దేశంలో ఇండియా కూటమి తరుపున కాంగ్రెస్ సిపిఐ సిపిఎం ముస్లిం లీగ్ పార్టీలను ఆదరించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు సి. లింగమయ్య, రాప్తాడు నియోజకవర్గం సభ్యులు పి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం ర్యాండమైజేషన్ ఏర్పాట్లను జాగ్రత్తగా చేపట్టాలి

ఇంచార్జి జిల్లా కలెక్టర్ కేతన్ గార్గ్

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : ఈవీఎంల ర్యాండమైజేషన్ కోసం ఏర్పాట్లను జాగ్రత్తగా చేపట్టాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. బుధవారం అనంతపురం నగరంలోని పాత ఆర్డీఓ కార్యాలయం కాంపౌండ్ లో ఉన్న ఈవీఎం గోడౌన్లో ఈవీఎంల ర్యాండమైజేషన్ కోసం ఏర్పాట్లను ఇంచార్జి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 12వ తేదీ నుంచి చేపట్టే ఈవీఎంల ర్యాండమైజేషన్ కోసం ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈవీఎంల ర్యాండమైజేషన్ కోసం ఎన్ని టేబుల్స్, కౌంటర్స్ ఏర్పాటు చేసుకోవాలి, తదితర వివరాలను ఆరా తీశారు. ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ కోసం పకడ్బందీగా భద్రత ఏర్పాట్లను చేపట్టాలన్నారు. నగర పాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, ఆర్డీఓ జి.వెంకటేష్, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, తహశీల్దార్ శివరామిరెడ్డి పాల్గొన్నారు.

పీఓ, ఏపీఓలది కీలక పాత్ర

విశాలాంధ్ర-రాప్తాడు : సార్వత్రిక ఎన్నికలలో ప్రిసైడింగ్ ఆఫీసర్లు(పీఓ), అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్ల(ఏపీఓ) పాత్ర కీలకమని రాప్తాడు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వసంతబాబు అన్నారు. మండలంలోని పంగల్ రోడ్డు సమీపంలో ఉన్న టీటీడీసీలో కనగానపల్లి, రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలాలకు సంబంధించిన పిఓ, ఏపిఓలకు శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఆదేశాల మేరకు మొదటి విడత శిక్షణ తరగతులను నిర్వహించారు. పోలింగ్ విధులు, ఈవీఎంలపై అవగాహన కల్పించారు. బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్లను పోలింగ్ కేంద్రాల్లో అమర్చడం, మాక్ పోలింగ్ నిర్వహణ, పీఓల హ్యాండ్ల బుక్‌లో సూచించిన విధంగా పోలింగ్ సామగ్రి పొందడం, ఫారాలు, కవర్స్, మెటీరియల్, మాక్ పోల్ సర్టిఫికెట్ ఇచ్చే విధానం, ఈవీఎంలను సీజ్ చేయడం తదితర అంశాలపై గురించి వివరించారు.

వైసీపీ పాలనలోనే అన్నివర్గాలకు మేలు

- వైసీపీ అభ్యర్థి విశ్వేశ్వర రెడ్డి

ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి..

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గం విడపన కల్లు మండలం కరకముక్కల గ్రామంలో బుధవారం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వర రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప గడపకు వెళ్లి వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమంపై వివరించారు. మరోసారి జగన్మోహన్ రెడ్డిని సీఎం చేయాలని కోరారు. ప్రజల నుంచి వారికి అనూహ్య స్పందన లభించింది. అనంతరం ప్రచార రథంపై ఎన్నికల ప్రచారం కొనసాగించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎవరెన్ని కుట్రలు చేసిన విజయం వైసీపీదే

- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

ప్రచార రథంపై నుంచి మాట్లాడుతున్న తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి

విశాలాంధ్ర-రాప్తాడు : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్ని పార్టీలు కలిసి వచ్చినా.. ఎవరెన్ని కుట్రలు పన్నినా వైసిపిదే విజయం అని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆశాభవం వ్యక్తం చేశారు. బుధవారం సాయంత్రం ఆయన జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మతో కలిసి అయ్యవారిపల్లి, ప్రసన్నాయపల్లి, చిన్మయ నగర్, కళాకారుల కాలనీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో అన్ని వర్గాల సంక్షేమం కోసం సీఎం వైఎస్ జగన్ చిత్తశుద్ధితో కృషి చేశారని అన్నారు. టిడిపి జనసేన అధినేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు బిజెపితో కుమ్మక్కై ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని అయితే జగన్ మాత్రం సింగిల్ గా ఎన్నికల బరిలో దిగుతున్నామని ప్రజలకు మంచి జరిగింది ఉంటేనే మరోసారి ఆశీర్వదించాలని కోరుతున్నారన్నారు. ఐదేళ్లలో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని, గత 25 ఏళ్ల పాటు మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా పని చేసిన పరిటాల కుటుంబం మాత్రం ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే ప్రస్తుత సంక్షేమ పథకాలన్నీ నిలిపేస్తారన్నారు. మరోసారి జగన్ సీఎం అయితేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. అందరికీ మంచి చేసే తనను మరోసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో కన్వీనర్ జూటూరు శేఖర్, ఎన్నికల ఇంచార్జ్ చిట్రెడ్డి సత్తిరెడ్డి, వైస్ ఎంపీపీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటమి భయంతో ప్రలోభాలకు తెర

రూ.2 కోట్లతో చీరలు కొనుగోలు చేశారు

ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పరిటాల సునీత

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: ఓటమి భయంతో రాప్తాడు నియోజకవర్గంలో వైసిపి నాయకులు అప్పుడే ప్రలోభాలకు తెరలేపారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అనంతపురం రూరల్ మండల పరిధిలో మూడో రోజు కూడా విస్తృతంగా పర్యటించారు. కొడిమి, ప్రజా చైతన్య కాలనీ, జ్యోతిబసు కాలనీ, ఆటో నగర్, దర్గా కొట్టాలు, తాటిచెర్ల, బీసీ కాలనీ, ఎస్సీ కాలనీల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక టిడిపి నాయకులు ప్రజలు ఆమెకు పెద్దఎత్తున ఘన స్వాగతం పలికారు. అలాగే స్థానికంగా ఉన్న సమస్యలను పరిటాల సునీత దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తర్వాత మీరు నా దృష్టికి తీసుకొచ్చిన సమస్యలన్నింటినీ పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. మరోవైపు 2014 నుంచి 2019 వరకు తాను మీ గ్రామాలకు కాలనీలకు ఎంత అభివృద్ధి, సంక్షేమం చేశానన్నది మీకే తెలుసన్నారు. కానీ ఓటు మాత్రం గత ఎన్నికల్లో ప్రకాష్ రెడ్డికి వేశారన్నారు. దాని వలన మీకు ఏం ప్రయోజనం జరిగిందో కూడా మీకు అర్థమవుతోందన్నారు. ఏ రోజు ప్రజల సమస్యలు పట్టించు కోకుండా కేవలం ఎమ్మెల్యే సోదరులు వారి తండ్రి వ్యాపారాలు సెటిల్మెంట్లలో మునిగిపోయారన్నారు. ఎవరి వ్యాపారం వారిదేనని.. ప్రజల సమస్యలు మాత్రం గాలికి వదిలేశారన్నారు. భూదందాలు, ఇసుక, ఎర్రమట్టి మాఫియాతో చెలరేగిపోయారన్నారు. ప్రస్తుతం ఎన్నికల్లో ఓటమి తప్పదన్న ఉద్దేశంతో అప్పుడే ప్రలోభాలకు తెరలేపారన్నారు. సుమారు రెండు కోట్ల రూపాయల విలువైన చీరలు కొనుగోలు చేశారని.. ఎవరైనా చీరలు ఇచ్చేందుకు మీ ఇంటి వద్దకు వస్తే వాటిని తీసుకొని ఓటు మాత్రం సైకిల్ గుర్తుకే వేయాలని సూచించారు. ఏదో వంద రూపాయల చీర ఇవ్వడం కాదని 5 వేల రూపాయలు మీకు ఇచ్చినా.. వారు చేసిన అక్రమ సంపాదనలో చాలా చిన్నదన్నారు. మరోవైపు వాలంటీర్ల ద్వారా పింఛన్ల పంపిణీ చంద్రబాబు ఆపేశారని దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పింఛన్లు ఆపే మనస్తత్వం ఏ రోజు చంద్రబాబుకు లేదన్నారు. వాలంటీర్ల ద్వారా పింఛన్లతో పాటు డబ్బు కూడా పంపిణీ చేసే అవకాశం ఉందన్న ఉద్దేశంతోనే ఎన్నికల కమిషన్ ఈ నిర్ణయం తీసుకుందన్నారు. అధికారులు వృద్ధులు వికలాం గుల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్లు పంపిణీ చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. పెన్షన్ దారులపై మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఈరోజు డబ్బుల విడుదల విషయంపై ఎందుకింత జాప్యం జరిగిందో సమాధానం చెప్పాలన్నారు. ప్రజలు అన్ని గమనించి మీ భవిష్యత్తు కోసం అలాగే రాష్ట్ర భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. రామగిరి, కనగానపల్లి, అనంతపురం రూరల్ మండ లాల పరిధిలో వైసీపీ నుంచి టిడిపిలోకి వలసలు కొనసాగుతున్నాయి. ప్రతిరోజు ఆ పార్టీ నుంచి నాయకులు తెలుగుదేశం పార్టీలో వచ్చి చేరుతున్నారు. తాజాగా రామగిరి పంచాయతీ, కనగానపల్లి మండలం, కొండపల్లి మరియు అనంతపురం రూరల్ మండలం పాపంపేట పంచాయతీ బసవతారకం నగర్‌కు చెందిన వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. పరిటాల సునీత, పరిటాల సిద్దార్థ వేర్వేరుగా పార్టీలోకి ఆహ్వానించారు.

బీటెక్, ఏం ఫార్మసీ పరీక్ష ఫలితాలు విడుదల



విశాలాంధ్ర-జెఎన్‌టీయూఏ : జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం పరిధిలో జనవరి, ఫిబ్రవరి నెలలో నిర్వహించిన బీ.టెక్ ఒకటవ సం.ఒకటవ సెమిస్టర్ (ఆర్23) రెగ్యులర్, బీ.టెక్ ఒకటవ, సెమిస్టర్ (ఆర్20), (ఆర్19), (ఆర్15) సప్లిమెంటరీ, బీ.టెక్ ఒకటవ సం.రెండవ సెమిస్టర్ (ఆర్20), (ఆర్19), (ఆర్15) సప్లిమెంటరీ, బీ.టెక్ ఒకటవ సం ..ఒకటవ సెమిస్టర్ (ఆర్15) సప్లిమెంటరీ (చివరి అవకాశం బీ.టెక్ ఒకటవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్15) సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలు, ఎం.ఫార్మసీ 1వ సెమిస్టర్ (ఆర్21) రెగ్యులర్, సప్లిమెంటరీ, ఒకటవ సెమిస్టర్ (ఆర్17) సప్లిమెంటరీ పలితాలు, రెండవ సెమిస్టర్ (ఆర్21), (ఆర్17) సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ ఆచార్య ఇ.కేశవరెడ్డి, కంట్రోలర్ అఫ్ ఎక్సామినేషన్ ఆచార్య బి.చంద్ర మోహన్‌రెడ్డి ఫలితాలను విడుదల చేశారు. పరీక్షా పలితాలను జెఎన్టియు వెబ్‌సైట్‌లో తెలుసుకోవాలని తెలిపారు.

రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబుతోనే సాధ్యం

రాప్తాడు టీడీపీ మండల ఇన్‌చార్జి ధర్మవరపు మురళి

విశాలాంధ్ర-రాప్తాడు : రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబుతోనే సాధ్యమని మండల ఇన్‌చార్జి ధర్మవరపు మురళి అన్నారు. మండలంలోని గాండ్లపర్తి గ్రామంలో బుధవారం సాయంత్రం కార్యక్ర మాన్ని నిర్వహించారు. వైసిపి ఐదేళ్ల పాలనలో అభివృద్ధి సంక్షేమాన్ని విస్మరించిందన్నారు రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాటలు తప్ప చేతల్లో చేసింది ఏమీ లేదన్నారు. చంద్రబాబు సీఎంగా అయితేనే ఏపీ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. హజీమంత్రి పరిటాల సునీతను ఎమ్మెల్యేగా గెలిపించుకుని చంద్రబాబును సీఎంగా చేసేందుకు ప్రతి ఒక్కరూ కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పంపు కొండప్ప ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శ్రీనివాసులు నాయకులు మరూరు గోపాల్, గంగలకుంట రమణ, ఇంద్ర, ప్రతాప్, నారాయణస్వామి, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు సాధ్యం ..

... టీడీపీ అభ్యర్థి పయ్యావుల కేశవ్

టీడీపీ మినీ మేనిఫెస్టోను వివరిస్తున్న పయ్యావుల కేశవ్

విశాలాంధ్ర-ఉరవకొండ : టీడీపీతోనే రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు ఉంటుందని ఉరవకొండ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి పయ్యావుల కేశవ్ అన్నారు. బుధవారం ఉరవకొండ పట్టణంలో గుంతకల్లు రోడ్డు నెహ్రూ నగర్, సివివి నగర్ కాలనీలలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు, తెలుగు మహిళలతో కలిసి ఇంటింటికీ వెళ్లి టిడిపి మినీ మేనిఫెస్టోను వివరించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలిపించాలని టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని తెలిపారు. కార్యకర్తలు సమష్టిగా పార్టీ విజయం కోసం సమన్వయంతో పనిచేయాలని కోరారు. టీడీపీ హయాంలో అన్ని బలహీన వర్గాలకు మేలు జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రెండు కళ్ళు దానం

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: తాడిపత్రి పట్టణానికి చెందిన సి. స్వాతి(32) బుధవారం ఉదయం 6:00 గంటలకి మరణించింది. భర్త , బంధువుల ఒప్పందంతో ఆమె రెండు కళ్ళు నేత్రదానం కోసం వైద్యులు స్వీకరించారు. ఈ మేరకు స్వామి కుటుంబ సభ్యులను ప్రభుత్వ సర్వజన వైద్యశాల అడిషనల్ డి.యం.ఇ /సూపరింటెండెంట్ డాక్టర్.కే.యస్. యస్. వెంకటేశ్వరరావు మరియు ఆర్.యం.వో డాక్టర్. పద్మజ మరియు డాక్టర్. హేమలత కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎల్ ప్రసాద్ కంటి ఆసుపత్రి హైదరాబాద్ సిబ్బంది పాల్గొన్నారు.

శివాజీ మహారాజ్ సేవలు మరువలేనివి

శివాజీ మహారాజ్ వర్ధంతి కార్యక్రమంలో వక్తలు

విశాలాంధ్ర-పామిడి: ఛత్రపతి శివాజీ మహారాజ్ 344వ వర్ధంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు శివాజీ విగ్రహాల వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా పామిడి పట్టణంలో ప్రభుత్వ వైద్యశాల పక్కన ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహాన్ని పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మంజునాథ్ రావు మాట్లాడుతూ ధైర్యానికి, ధీరత్వానికి మరో పేరు శివాజీ అని కొనియాడారు యువత శివాజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భావసర్ క్షత్రియ సమాజ్ సభ్యులు శ్రీనివాసరావు, దీపక్, అశోక్, రవి, హరీష్, నందు, నారాయణ,ప్రవీణ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పురావస్తు ప్రదర్శనశాల ప్రారంభం

మ్యూజియం సందర్శనకు వచ్చిన విద్యార్థులు, ఔత్సాహికులు

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : ప్రభుత్వ పురావస్తు ప్రదర్శనశాలను బుధవారం సహాయ సంచాలకులు వి.రజిత ప్రారంభించారు. ఈ మ్యూజియంను సందర్శకుల సందర్శనార్థం ఉమ్మడి జిల్లా ప్రజలు, సందర్శకులు, పర్యాటకులు, విద్యార్థులు, స్టూడెంట్స్, చరిత్ర పరిశోధక విద్యార్థులు మ్యూజియంను సందర్శించి చారిత్రక స్పృహను పెంపొందించుకోవాలన్నారు. అనంత జిల్లా కేంద్రం ఆదిమూర్తి నగర్‌లో ఫారెస్ట్ ఆఫీసు ఎదురుగా ఉన్నటువంటి పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు ప్రభుత్వ ప్రదర్శన శాలను కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ "మ్యూజియం గ్రాంట్ స్కీమ్" క్రింద రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ సహకారంతో రాష్ట్ర పురావస్తు మరియు ప్రదర్శన శాలల శాఖ ఆధ్వర్యంలో నూతనంగా మూడంతస్థులతో నిర్మించడమైనది. ఈ మ్యూజియంలో ప్రీ-హిస్టారిక్ (చారిత్రక కాలం) నుండి ఆధునిక కాలం వరకు అనగా పురాతన మానవుడు ఉపయోగించిన పనిముట్లను, కుండలను, టెర్రకోట బొమ్మలు, సున్నపు బొమ్మలు, పురాతన ఇటుకలు, బ్రాంజెస్, బిద్రీవేర్, చైనావేర్, పింగాణి పాత్రలు, శాసనపు నకళ్ళు, నాణెములు, ఆయుధములు మరియు పెయింటింగ్స్ సందర్శకులకు ప్రదర్శనకు ఉంచడం జరిగినది. జిల్లా చారిత్రక సంపదపై అవగాహన పెంచుకొనుటకు మ్యూజియం సందర్శన ఒక అద్భుత అవకాశమని, దీనిని అందరూ సద్వినియోగ పరచుకోవాలని కోరారు.

వాలంటీర్ల రాజీనామా...

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం బూదగవి గ్రామ వాలంటీర్లు పదిమంది బుధవారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. ఎంపీడీవో అమృత రాజుకు రాజీనామా పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి మాకు వాలంటీర్ ఉద్యోగం కల్పించి, మాకుటుంబాలకు జీవనోపాధి కల్పించి మాకు కల్పతరువు అయ్యారని అలాంటి జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటానికి మాకు ఎన్నికల కమిషన్ పెట్టిన షరతులు నచ్చక, జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ఉద్యోగాన్ని ఆయన కోసమే త్యాగం చేస్తూ, మే నెలలో జరిగే ఎన్నికల సంగ్రామంలో సైనికుల్లా పనిచేసి నియోజక వర్గంలో విశ్వేశ్వరరెడ్డి గెలుపు కోసం పనిచేసి, జగన్మోహన్‌రెడ్డిని ముఖ్య మంత్రి చేసుకునేందుకు మావంతు కృషి చేస్తామని తెలిపారు.

ప్రభుత్వాన్ని ఎన్నుకోవడంలో యువత కీలక పాత్ర పోషించాలి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : బాధ్యతాయుతమైన ప్రభుత్వాన్ని ఎంచుకోవడంలో యువత కీలకమైన పాత్ర పోషించాలని అనంతపురం అర్బన్ తాసిల్దార్ శివరాంరెడ్డి పిలుపునిచ్చారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో ఓటర్ అవగాహనపై ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎన్నికలు జరుగుతున్నాయని, ఇందులో యువత కీలకమైన పాత్ర పోషించాలంటే ముందుగా ఓటర్ గా నమోదు చేసుకోవాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో మీ ఓటు వేయడంతో పాటు, ప్రతి విద్యార్థి కనీసం పది మందికి ఓటు గొప్పతనం గురించి తెలియజేసి వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా చూడాలని పేర్కొన్నారు. మీ ప్రాంతంలో ఎవరైనా ఓటు కోసం ప్రలోభం చేస్తున్నట్లయితే వారి వివరాలతో పాటు ఫోటోలను కూడా ఎన్నికల యాప్ లో నమోదు చేయడం ద్వారా ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరిగేలా చూడాలని యువతను కోరారు. ప్రిన్సిపల్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ ఓటు అనే ఆయుధం ద్వారా సమర్థవంతమైన నాయకుడిని ఎంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలియజేశారు. ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొని ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉందని, మీరంతా ప్రజాస్వామ్య మనుగడకు కోసం కృషి చేయా లన్నారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారులు పద్మావతి, జ్యోతి, జిఎల్ఎన్ ప్రసాద్, అచ్యుతానంద, ఎన్ఎస్ఎస్ అధికారులు విష్ణు ప్రియ, సుధాకర్, సోమశేఖర్ రామకృష్ణ, శ్రీనివాసులు బాలాజీ నాయక్, విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

Anantha Lakshmi
INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
(Approved by AICTE, New Delhi, Accredited by NAAC, NBA & Affiliated to JNTUA)

RECRUITMENT NOTIFICATION

APPLICATIONS ARE INVITED FOR FOLLOWING POSTS

Post	Department	Qualification
➢ Professor ➢ Associate Professor ➢ Asst Professor Diploma ➢ Sr. Lecturer ➢ Lecturer	CSE, CSE(AIML), CSE (DATA SCIENCE), ECE, EEE, MCA, MBA Mathematics, Physics, Chemistry, English	Qualification and Experience as per AICTE Norms

Note: Candidates with Ph.D, M.Tech., with CSE, CSE(AIML) & CSE(DS) are preferred.

Faculty with NAAC & NBA Accreditation knowledge will be preferred. Send hard/soft copy of resume with all valid certificates of qualification and experience to the given address on or before 06/04/2024.
Sd/-PRINCIPAL

E-MAIL: principal@alits.ac.in,
NEAR S.K. UNIVERISTY, ITIKALAPALLI (V),
ANANTHAPUR (DIST) A.P.-515721

ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్లు పంపిణీ చేయాలి

సీపీఐ పార్టీ ముదిగుబ్బ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు

విశాలాంధ్ర బ్యూరో-శ్రీ సత్యసాయి: సామాజిక పింఛన్లు పంపిణీలో భాగంగా మండలంలోని పింఛన్ లబ్ధిదారులకు గతంలో మాదిరి వారి ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్లు పంపిణీ చేయాలని సీపీఐ పార్టీ ముదిగుబ్బ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు బుధ వారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా శ్రీనివాసులు విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న దృష్ట్యా ఎన్నికల కమిషన్ వాలంటీర్లను వారి విధులు నుంచి దూరంగా ఉంచినా ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేయరాదనే నిబంధన మాత్రం ఎక్కడ విధించలేదు, వాలంటీర్లను పక్కన పెట్టారనే సాకుతో సచివాలయాల వద్ద పింఛన్లు పంపిణీ చేయాలని వైసీపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం విచారకరమన్నారు. ఈ పరిస్థితుల్లో పింఛన్ దారులు సచివాలయాల వద్ద గంటల తరబడి వేచి ఉండి పింఛన్లు తీసుకోవడానికి నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు, ప్రభుత్వం తక్షణమే సచివాలయ ఉద్యోగులతో పాటు పని లేక ఖాళీగా ఉన్న ఇతర ప్రభుత్వ సిబ్బందితో ఇళ్ల వద్దే పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. ప్రధాన ప్రతిపక్షమైన టీడీపీ ఇతర ప్రతిపక్ష నాయకులు గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులతో ఇళ్ల వద్దే పింఛన్ పంపిణీ చేయడానికి చర్యలు తీసుకోవాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించారని, ప్రస్తుతం ఎండ తీవ్రత అధికంగా దృష్ట్యా ఉన్నతాధికారులు తక్షణమే ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు

సుపరిపాలన కాంగ్రెస్‌తోనే సాధ్యం

- కాంగ్రెస్ అభ్యర్థి దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి ..

మాట్లాడుతున్న మధుసూదనరెడ్డి

విశాలాంధ్ర-పుట్టపర్తి: దేశంలో, రాష్ట్రంలో కానీ సుపరిపాలన అందించేది కాంగ్రెస్‌తోనే సాధ్యమని పుట్టపర్తి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక సాయి మా హెూటల్ లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ తాను మొదటి నుంచి కాంగ్రెస్‌లో ఉండి వైసీపీ అభిమానిగా ఉండేవాడిని అన్నారు. ఆ పార్టీలో ఇమడ లేక బయటకి వచ్చాను అన్నారు. జగన్ కేసులకు భయపడి మోడీ వద్ద సాష్టాంగ నమస్కారాలు చేస్తున్నారని ప్రత్యేక హెూదా విభజన ప్రయోజనాలు సాధించడంలో ముఖ్యమంత్రి పూర్తిగా విఫలమయ్యాడన్నారు. ఇలాంటి వ్యక్తిగత ప్రయోజనాలు కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ఇలాంటి వారితో రాష్ట్రం అభివృద్ధి కాదని తాను ఆ పార్టీకి గుడ్ బాయ్ చెప్పి వైఎస్ షర్మిల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరానన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా విప్పుగా మంత్రిగా పనిచేసిన పల్లె రఘునాథ రెడ్డి నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. 15 ఏళ్లు పాటు ఆయన పనితీరును గమనించామని అలాగే ప్రస్తుత ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి 193 చెరువులకు నీరు ఇస్తామని ప్రగల్భాలు పలికి ఎన్నికల ముందు తూతూ మంత్రంగా భూమిపూజ చేసి జిమ్మిక్కులు చేస్తున్నాడు అన్నారు. మద్యపానం నిషేధం అని చెప్పిన జగన్ ప్రాణాంతకరమైన నాసిరకం మద్యాన్ని అందిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రత్యేక హెూదా రాష్ట్రానికి వస్తుందని, ప్రతి మహిళకు ఏడాదికి రూ.లక్ష ఇస్తామని, రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తామన్నారు. ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ నాయకులు కోటా సత్యం, నల్లమాడ గౌస్ భాష, పట్టణ పార్టీ కన్వీనర్ పుట్ల గంగాద్రి, లక్ష్మీనారాయణ, వాసుదేవ రెడ్డి, శ్రీధర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అన్ని వర్గాల వారికి న్యాయం

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం : అన్ని వర్గాల వారికి న్యాయం చేయడమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని 32, 19వ వార్డుల నుండి 32 వ వార్డు ఇన్‌ఛార్జి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో 305 కుటుంబాలు, 19వ వార్డు ఇంచార్జి కేశగాల కృష్ణల ఆధ్వర్యంలో 109 కుటుంబాలు వైసీపీలోకి చేరారు. ఎమ్మెల్యే వారందరిక పార్టీ కండువా కప్పి ఘనంగా స్వాగతించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలు నచ్చడం వల్లనే తాము వైసీపీలో చేరామని, పార్టీ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కార్యకర్త పార్టీకి వెన్నెముక లాంటి వారిని, ఏ కష్టం వచ్చినా ప్రభుత్వంతో పాటు తాను కూడా అండగా ఉంటానని తెలిపారు. పింఛన్లు ఆపిన చంద్రబాబుకు ప్రజా కోర్టులో శిక్ష తప్పదని తెలిపారు. కార్యక్రమంలో 32వ వార్డు కౌన్సిలర్ శారద, ఇన్చార్జ్ భాస్కర్ రెడ్డి, 19వ వార్డు కౌన్సిలర్ కేశగాల కృష్ణవేణి, వార్డు ఇన్చార్జ్ కేశగాల కృష్ణ, పట్టణ అధ్యక్షులు కోటిరెడ్డి బాల్రెడ్డి, నీలూరి ప్రకాష్, సీనియర్ నాయకులు రాజారెడ్డి, ఉడుముల రామచంద్ర, సుభాన్ బాషా, గజ్జల శివ, తొండమల రవి, సుభహాన్ తీర్థాల రమణ, అమీర్ భాష, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాబా భక్తుడు ప్రొఫెసర్ అనిల్‌కుమార్ మృతి పట్ల సంతాపం

విశాలాంధ్ర-ధర్మవరం: పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో బాబా భక్తుడు ప్రొఫెసర్ అనిల్‌కుమార్ కామరాజు బుధవారం మృతి చెందడంతో, ధర్మవరం శ్రీ సత్య సాయి సేవ సమితి శ్రీ సత్య సాయి భజన మండలి, బాల వికాస్ మండలి వారు సంతాపం తెలియజేశారు. బుధవారం మాట్లాడుతూ పుట్టపర్తి బాబా 2011 ఏప్రిల్‌లో తన సొంత శరీరాన్ని విడిచిపెట్టిన ప్రదేశానికి కొన్ని అడుగుల దూరంలో ఉన్న తన చిరకాల భక్తుడైన ప్రొఫెసర్ అనిల్ కుమార్ కామరాజు కూడా చేరుకోవడం జరిగిందని తెలిపారు. వారు పుట్టపర్తికి, బాబాకు చేసిన సేవలు అనన్యనీయమని తెలిపారు. సత్య సాయి బాబా ప్రసంగ అనువాదకుడిగా పేరొందిన అనిల్‌కుమార్ మృతి చాలా బాధాకరమని తెలిపారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న అనిల్‌కుమార్ పుట్టపర్తి శ్రీ సత్య సాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో బుధవారం ఉదయం మృతి చెందారని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

ఇకనుండి వాటర్ బెల్స్ ప్రారంభం

విశాలాంధ్ర-ధర్మవరం: మండల పరిధిలోని గ్రామీణ పట్టణ ప్రాంతాలలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఇకనుండి ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వాటర్ బెల్స్ అమలు చేస్తామని ఎంఈఓలు గోపాల్ నాయక్, రాజేశ్వరి దేవి తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎండల తీవ్రత నేపథ్యంలో విద్యార్థుల్లో డీహైడ్రేషన్ ముప్పును నివారించేందుకు రోజులో మూడుసార్లు బెల్స్ మోగించాలని ఆదేశాలు అందినట్లు తెలిపారు. ఉదయం 8:45 కు, 10:50 కు, 11:50కు గంట కొట్టాలని తెలిపారు. అదేవిధంగా వడదెబ్బ తగలకుండా విద్యార్థులకు తగిన సూచనలు కూడా ఇవ్వాలని తెలిపారు.

సీఎం పర్యటన విజయవంతం చేసిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు...

- ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్

విశాలాంధ్ర-కదిరి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్రకు హాజరై సీఎం జగనన్న కదిరి పర్యటనను విజయవంతం చేసిన అశేష జన వాహినికి పేరు పేరునా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం తననివాసంలో ఏర్పాటు చేసిన సీఎం జగనన్న పర్యటన విజయవంతం చేసిన నియోజకవర్గ ప్రజలకు, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఎల్లవేళలా కృతజ్ఞుడనై ఉంటానని ఉరకలెత్తే ఉత్సాహంతో బస్సు యాత్రలో పాల్గొన్న మీ అభిమానం చూస్తుంటే కదిరి నియోజకవర్గంలో ముచ్చటగా మూడోసారి వైసీపీ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. ఈ ఉత్సాహం, అభిమానం రాబోయే సార్వత్రిక ఎన్నికల వరకు కొనసాగిస్తూ అఖండ మెజారిటీ కోసం సైనికుల పని చేయాలని కోరారు. పులివెందుల పక్కనే ఉన్న కదిరి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయాలన్న తపన, ఆసక్తి సీఎం జగనన్నకు ఉందన్నారు.

ఐచర్ వాహనం ఢీకొని కూలి మృతి

విశాలాంధ్ర-గోరంట్ల: ఈచర్ వాహనం ఢీకొని రోడ్డు దాటుతున్న నాసన్ కూలీ మృతి చెందాడు. సిఐ సుబ్బరాయుడు తెలిపిన వివరాల మేరకు ఛత్తీస్‌గడ్ రాష్ట్రం, రాజనందగోన్ జిల్లా, ఢీకొట్ట గ్రామానికి చెందిన మనోహర్ కన్వర్, భార్య సున్నతి కన్వర్, పిల్లలతో కలిసి నాసిన్ అకాడమీలో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే స్వగ్రామానికి వెళ్లడానికి రోడ్డు దాటుతుండగా బెంగళూరు నుండి హైదరాబాద్ వెళుతున్న ఐచర్ వాహనం ఢీకొనడంతో మనోహర్ కన్వర్(34) తీవ్రంగా గాయపడ్డాడు, హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, పరిస్థితి విషమంగా ఉండడంతో ప్రథమ చికిత్స అనంతరం మెరుగని వైద్యం కోసం అనంతపురం సర్వజన ఆస్పత్రికి తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

వైసీపీ నాయుడికి పరామర్శ...

విశాలాంధ్ర-గోరంట్ల : గోరంట్ల మండలం గల ఎముకల గుట్లపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు ఎం.లక్ష్మిరెడ్డి కొద్ది రోజులుగా గుండెకు సంబంధించిన అనారోగ్య సమస్యతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న స్త్రీ శిశు శాఖ మంత్రి ఉషశ్రీ భర్త చరణ్ రెడ్డి బుధవారం లక్ష్మి రెడ్డి ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారుఉ. ఆరోగ్య స్థితిగతులపై ఆరా తీశారు. ఆయన వెంట సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నర్సంపల్లి శివారెడ్డి, జడ్పిటిసి పాలజీ రామ్ నాయక్, సర్పంచ్ శివమణి రెడ్డి, వార్డ్ మెంబర్ జగన్ రెడ్డి, వీరనారాయణరెడ్డి,శరత్ కుమార్ రెడ్డి, జైపాల్ రెడ్డి,సమరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు

టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు

విశాలాంధ్ర-కొత్తచెరువు : వైసీపీ నుండి టీడీపీలోకి వలసలు రోజురోజుకు పెరుగుతున్నాయని మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి తెలిపారు. మండలం పరిధిలోని బండ్లపల్లి పంచాయతీలోని ఎర్రపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన జయహెూ బీసీ సమావేశంలో పలు వైసీపీ కుటుంబాలు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పుట్టపర్తి నియోజకవర్గం టీడీపీ ఉమ్మడి కూటమి అభ్యర్థి పల్లె సింధూర భర్త వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి, హిందూపురం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బికే పార్థసారథి సమక్షంలో కురుబ కిష్ట రమాదేవి, వీరితో పాటు 35 కుటుంబాలు టీడీపీలో చేరారు. అంతకు ముందు టీడీపీ అభ్యర్థి పల్లె సింధూరకు గ్రామస్తులు డప్పు వాయిద్యాలతో అపూర్వ స్వాగతం పలికారు. పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ జగన్‌రెడ్డి ప్రభుత్వం సామాజిక పెన్షన్లను సకాలంలో పంపిణీ చేయకుండా ఇబ్బందిపెడుతోందని మండిపడ్డారు.

ఎన్నికల ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా తెలుసుకోవాలి

- ఓటింగ్ కంపార్టుమెంట్‌లోకి ఓటర్ తప్ప ఎవరూ వెళ్లరాదు..
- ఎన్నికల విధులకు 12 వేల మంది సిబ్బంది కేటాయింపు
- జిల్లా కలెక్టర్ అరుణ్‌కుమార్..

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

విశాలాంధ్ర-ధర్మవరం : ఎన్నికలకు సంబంధించిన ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అవగాహన చేసుకోవాలని, ఓటింగ్ కంపార్టుమెంట్‌లోకి ఓటరుతప్ప మరెవ్వరు కూడా వెళ్ల రాదని, ఎన్నికల విధులకు సుమారు 12 వేల మంది సిబ్బంది హాజరవుతున్నట్లు కలెక్టర్ అరుణ్‌బాబు తెలిపారు. బుధవారం పట్టణంలోని ఆర్డీఓ సమావేశ భవనంలో ఏర్పాటుచేసిన పీఓ, ఓపీఓ శిక్షణ తరగతులకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి అంశంపై మంచి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ శిక్షణ తరగ తుల్లో ఎలాంటి సందేహాలు ఉన్న నివృత్తి చేసుకోవాలన్నారు. ఇంకా రెండు, మూడు శిక్షణ తరగతులు నిర్వహిస్తామ న్నారు. లోకసభకు ప్రత్యేకంగా, అసెంబ్లీకి ప్రత్యేకంగా పోలింగ్ నిర్వహణ ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ ప్రతి ఎలక్షన్లకు ప్రత్యేక పుస్తకాలు అందజేస్తూ ఉన్నదని వాటిని సమగ్రంగా చదివి మంచి పట్టు సాధించాలని తెలిపారు. చట్టాల గురించి, అన్ని రకాల ఫారాల గురించి తెలుసుకోవాలన్నారు. పోలింగుకు ఏడు రోజులు ముందు ఫారం 12లో పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేయా లన్నారు. అది ఈడీసీ కోసం అయితే 12 ఫస్ట్ చేసుకోవా లన్నారు. పోలింగ్ ముందు రోజు ధర్మవరం మార్కెట్ యార్డ్‌లో నియోజకవర్గానికి సంబంధించిన ప్రెసిడెంట్ అధికారులతో పాటు సహాయ ప్రెసిడెంట్ అధికారులు, ఓపిఓలు ఆయా పోలింగ్ స్టేషన్లకు కేటాయిస్తామన్నారు. ఎన్నికల సమయంలో ఎలాంటి సమస్య వచ్చినా రూట్ ఆఫీసర్, రిటర్నింగ్ అధికారికి తెలియజేయాలన్నారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతం నమోదు చేయా నన్నారు. మాకు పోల్ 90 నిమిషాల ముందే స్టార్ట్ చేయాలని, మాక్ పోల్ సమయంలో ఇద్దరు అభ్యర్థులు, పోలింగ్ ఏజెంట్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. అయితే కనీసం ఇద్దరు అభ్యర్థులు పోలింగ్ ఏజెంట్లు హాజరు కాకపోతే పది నిమిషాలు వేచి చూసి, అప్పటికి ఏజెంట్లు రాకపోతే ప్రెసిడెంట్ అధికారి మైక్రో అబ్జర్వర్, పోలింగ్ అధికారుల సమక్షంలో మాకు పోల్ ప్రారంభించవచ్చు నని తెలిపారు. ఉదయం 5:45 గంటలకు ప్రారంభించా లని, మే 13వ తేదీన ఉదయం 7 గంటలకే పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహణ ఉంటుందని తెలిపారు. పోలింగ్ ముందు రోజు పీ వోలు ,ఏపీవోలు, ఎన్నికల మెటీరియర్లు తీసుకోవాలన్నారు. అదే మెటీరియర్లతో తిరిగి అప్పగించాలని, ఎన్నికల సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ప్రత్యేక బందోబస్తు ద్వారా ఆయా పోలింగ్ స్టేషన్ల వద్ద ఎన్నికల సిబ్బందిని చేర్చడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ స్టేషన్లలో ఎవరు సెల్ ఫోన్లు వాడరాదన్నారు. టెండర్ ఓటు, మాకు పోల్ సమయంలో తీసు కోవాల్సిన జాగ్రత్తలు, ఓటరు అనధికారిగా ఇచ్చిన ఓటర్ స్లిప్‌తో వస్తే, ఎలక్షన్ కమిషన్ చెప్పిన సమయానికి పోలింగ్ ముగించాలన్నారు. పోలింగ్ సమయం ముగిసిన వరుసలోని చివరి ఓటరుకు ఒకటో నెంబర్ స్లిప్ టోకన్ ఇవ్వాలని, మొదటి వ్యక్తికి చివర అంకె స్లిప్పును ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామ్కుమార్, నియోజవర్గ సంబంధించిన ఎమ్మార్వోలు, ట్రైనీలు రాంప్రసాద్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ వ్యవహారంలో అసత్య ప్రచారంపై టీడీపీ నేతల ఆగ్రహం

డీలర్ భర్తపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోతో వాగ్వాదం

విశాలాంధ్ర-గోరంట్ల : ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వాలంటీర్లను పెన్షన్ల పంపిణీకి దూరంగా ఉంచాలని ఆదేశించారని, అయితే అనవసరంగా వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజకీయం చేస్తూ పెన్షన్ లబ్ధిదారులను తప్పుదోవపట్టిస్తున్నారని టీడీపీ నాయకులు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆందోళనకు దిగారు. టీడీపీ జిల్లా కార్యదర్శి వేణు జయరాం అంపయ్య శ్రీనివాసులు బీజేపీ మండలాధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, మునిస్వామి, జనసేన నాయకులు సంతోష్ సురేష్ శ్రీనివాసులు మల్లికార్జున ఎంపీడీవో ప్రవీణ్ కుమార్‌తో వెంటనే డీలర్ భర్త సమరసింహారెడ్డిపై చర్యలు తీసుకోవాలని వాగ్వాదానికి దిగారు, అలాగే ప్రభుత్వం తెలుగుదేశం పార్టీపై బురద చల్లే ప్రయత్నంలో భాగంగా పెంచర్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆలస్యం చేస్తున్నదని, 3 తేదీ అయినా కనీసం పెన్షన్ల డబ్బును కూడా బ్యాంకులకు పంపకపోవడం ఎంతవరకు సమంజసమ ప్రశ్నించారు, వెంటనే వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు ఇళ్ల వద్దకే సచివాలయ ఉద్యోగుల ద్వారా పెన్షన్ల పంపిణీ ప్రారంభించాలని డిమాండ్ చేశారు, ఈ విషయంపై ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఇప్పటికే అమౌంటు బ్యాంకులకు చేరినట్లు తమకు సమాచారం అందిందని వెంటనే డ్రా చేస సచివాలయాలలోనే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఎవరు ఆందోళన చెందాల్సిన పనిలేదని ఎనిమిదో తేదీ వరకు పెన్షన్ల పంపిణీ ఇవ్వడం జరుగుతుందన్నారు, అలాగే 85 ఏళ్ల పైబడిన వారికి, వికలాంగులకు, మంచానపడ్డ వారికి, అనారోగ్యానికి గురైన వారికి ఇళ్ల వద్దనే వెళ్లి పంపిణీ చేసేలా జిల్లా అధికారులు చర్యలు చేపట్టారని తెలిపారు.

సత్య సాయిబాబా అనువాదకుడు అనిల్‌కుమార్ మృతి



విశాలాంధ్ర-పుట్టపర్తి: సత్య సాయి బోధనలను ఉపన్యాసాలను ఆంగ్ల అనువాదకులు ప్రొఫెసర్ అనిల్ కుమార్ (80) మృతి చెందారు. బుధవారం సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో హృదయ సంబంధిత వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతూ మృతి చెందారు. సుదీర్ఘకాలంగా సత్యసాయిబాబా అనువాదకులుగా సేవలు అందించిన ఆయన మృతి పట్ల బాబా భక్తులు దిగ్భ్రాంతి చెందారు. దేశ విదేశాలలో సుపరిత వ్యక్తి అయిన బాబా అనువాదకులు మృతి చెందడం పట్ల పలువురు సంతాపం తెలిపారు.

మరో సేవకు శ్రీకారం..

మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఔదార్యం

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు మానవతా విలువలు పెంచేందుకు మరో సేవకు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ శ్రీకారం చుట్టింది. అతి త్వరలో బాడీ ఫ్రీజర్ బాక్స్‌ను పేద ప్రజలకు ఉచితంగా ఇచ్చేందుకు సిద్ధపడింది. ఈ ఫ్రీజర్ బాక్స్ కావలసినవారు పూర్తిగా ఉచితంగా సంస్థ ఇస్తుంది. ఈ సందర్భంగా అధ్యక్షుడు తల్లం నారాయణమూర్తి, కార్యదర్శి చిన్నప్ప మాట్లాడుతూ కొంతమంది దాతలు ద్వారా విరాళాలు సేకరించి సభ్యులు నడుమ బాడీ ఫీచర్ బాక్సు ను తయారు చేయించడం జరిగింది. పట్టణములో ఎవరికైనా బాడీ ఫ్రీజర్ బాక్స్ కావలసిన వారు ఈ సేవను వినియోగించుకోవాలని సూచించారు. బాడీ ఫ్రీజర్ బాక్స్ రూ.1,40,000తో తయారు చేయించామని చెప్పారు. మానవతా సంస్థ చేస్తున్న పలు సేవలు పట్ల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

నేడు సత్యకుమార్‌యాదవ్ రాక

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ గురువారం ధర్మవరం పట్టణానికి గురువారం రానున్నట్లు జనసేన, టీడీపీ, బీజేపీ శ్రేణులు తెలిపారు. సత్యకుమార్ యాదవ్‌కు ఘన స్వాగతం పలికేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. సత్యకుమార్ యాదవ్ తో పాటు పరిటాల శ్రీరామ్ కూడా హాజరవుతారన్నారు. ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ అనంతరం పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్లో బహిరంగ సభ ఉంటుందన్నారు. పట్టణంలోని 40 వార్డులలో గల తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. గురువారం మధ్యాహ్నం 12 గంటలకు పట్టణంలో గల గాంధీ నగర్‌లో ఉన్న మారుతీ రాఘవేంద్ర స్వామి కళ్యాణ మండపానికి చేరుకోవాలని తెలిపారు.

ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీ చేయాలి

బీఎస్పీ ఇంచార్జ్ సాకే వినయ్ కుమార్

విశాలాంధ్ర-ధర్మవరం: వృద్ధులకు వికలాంగులకు ఇంటి వద్దనే పెన్షన్లు పంపిణీ చేయాలని ధర్మవరం నియోజకవర్గ బీఎస్పీ పార్టీ ఇంచార్జ్ సాకే వినయ్‌కుమార్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎండ తీవ్రత అధికంగా ఉందని వృద్ధులు వికలాంగులకు ఎండలో బయటికి రావాలంటే ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని, కావున నేరుగా వారి ఇంటి వద్దకే పెన్షన్ అందేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. షెడ్యూల్ తేదీలోగా పెన్షన్లు అందించేందుకు మరింత సిబ్బందిని నియమించుకొని పూర్తి దశలో పెన్షన్ పంపిణీ చేయాలన్నారు. అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీలు అనవసర రాద్ధాంతాలు చేయకుండా ప్రజలకు పెన్షన్ ఎలా ఏర్పాటు చేయాలి అన్న వాటిపై స్పందిస్తే బాగుంటుందని సలహా ఇచ్చారు.

14న ఉచిత వైద్య శిబిరం..

- కరపత్రాలు విడుదల..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాలలో ఈనెల 14వ తేదీ ఆదివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరమును నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు జయసింహ, కార్యదర్శి నాగభూషణ, కోశాధికారి సుదర్శన్ గుప్తా, ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి, క్యాంపు చైర్మన్ శ్రీని వాసరెడ్డి తెలిపారు. సాంస్కృతిక మండలిలో శిబిర కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ ఈ శిబిరం శంకర కంటి ఆసుపత్రి-బెంగళూరు, జిల్లా అందత్వ నివారణ సంస్థ-అనంతపురం వారి సహాయ సహకారాలతో నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. శిబిర దాతలుగా దాసరి నారాయణప్ప జ్ఞాపకార్థం వీరి సతీమణి దాసరి బసమ్మ, కోడలు దాసరి లక్ష్మీ దేవమ్మ కుమారుడు దాసరి రామచంద్ర వ్యవహరిస్తున్నారని, కంటి వైద్య చికిత్సలు పొందిన వారిలో అర్హులైన ఆపరేషనుకు ఎంపికైన వారికి ఉచితంగా ఆపరేషన్‌తో పాటు రవాణా ఖర్చులు ఉచిత అద్దాల పంపిణీ కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కళ్ళలలో ఉచిత లెన్స్ కూడా అమర్చబడునని తెలిపారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా గుర్తింపు ఓటర్ కార్డు, సెల్ నెంబర్‌తో కూడిన చిరునామాతో రావాలని తెలిపారు. ఎలాంటి కార్డులు తేవాల్సిన పనిలేదన్నారు. బీపీ, షుగర్ తగ్గించుకొని రావాల్సి ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 9440929894కు గానీ 9493361692, 994937590కు సంప్రదించాలని తెలిపారు.

అభివృద్ధి, సంక్షేమ పాలన కావాలంటే జగన్‌కు పట్టం కట్టాలి ..

విశాలాంధ్ర-చిలమత్తూరు రూరల్: మండల పరిధిలోని సంజీవరాయనపల్లి పాత చామలపల్లి , ఆదేపల్లి, కొత్త చామలపల్లి, చినన్నపల్లి లాలేపల్లి తదితర గ్రామాలలో ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక, ఎంపీ అభ్యర్థి శాంతమ్మను వచ్చే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకే ఓటు వేసి వైస్సార్సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని దీపికమ్మ భర్త వేణు రెడ్డి ఎంపీపీ పురుషోత్తం రెడ్డి గ్రామ ప్రజలను కోరారు. దీంతో ఆయా గ్రామాలలో అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఘన స్వాగతం పలుకుతూ హారతులు పట్టారు . పాత చామల పల్లి గ్రామానికి వైసీపీ నాయకులు వెళ్లగానే నూతనంగా పార్టీలో చేరిన మాజీ చంద్రదండు ఉపాధ్యక్షుడు అన్సార్ అహ్మద్ హాజరు కావడంతో ఆయన వెంట మరింతమంది విరివిగా విచ్చేశారు అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి సీఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర రెడ్డి, రామకృష్ణారెడ్డి, నాగభూషణ్ రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, తదితరులు వైఎస్ఆర్సిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ జాప్యానికి ప్రభుత్వానిదే బాధ్యత

సీపీఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు మండిపాటు

విశాలాంధ్ర-పెనుకొండ: పట్టణంలో బుధవారం సిపిఐ డివిజన్ కార్యదర్శి, శ్రీరాములు పాత్రికేయులతో మాట్లాడుతూ పెన్షన్ల పంపిణీ జాప్యానికి ప్రభుత్వమే కారణమని విమర్శించారు. మండల వ్యాప్తంగా 7 346 మంది లబ్ధిదారులు ఉండగా 1వ తారీఖున ఇవ్వాల్సిన పెన్షన్లు 3వ తారీకు కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేకపోతున్నదని, వాలంటీర్ల మీద సాకులు చెప్పడం ప్రతిపక్షాలపై బురద జల్లడం అధికార పార్టీకి అలవాటైందన్నారు. 3వ తేదీ అయిన రాష్ట్ర ప్రభుత్వం అవ్వ తాతలకు ఇవ్వాల్సిన పెన్షన్ల మొత్తం మండలాల వారీగా జమ కాక పంచాయతీ కార్యదర్శులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. పెన్షన్ల పంపిణీకి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూడకుండా ఇతరుల మీద నెపం నెట్టడం మంచిది కాదన్నారు. ఇంతవరకు నగదు జమ కాక పంచాయతీ కార్యదర్శి తలలు పట్టుకుంటే.. రాష్ట్ర ప్రభుత్వమేమో 3వ తారీఖున ఇస్తామని సచివాలయం దగ్గర ఇస్తామని ఆర్భాట ప్రకటనలు చేస్తున్నారే తప్ప నిధులు జమ చేయడం లేదని, ఈ తప్పును రాష్ట్ర ప్రభుత్వం సరిచేసుకోకుండా ఇతరులపై నెట్టడం అవ్వ తాతలను వికలాంగులను వృద్ధులను ఏడిపించడం మంచిది కాదన్నారు. వారి ఓటు బ్యాంకును మలుచుకోవడానికి వారిలో ప్రతి పక్షాల మీద ద్వేషం పుట్టడానికి కావాలనే ఆలస్యం చేస్తున్నదని ఆరోపించారు. త్వరగా నిధులు జమ చేసి పంపిణీ చేస్తే సమస్య ఉండదన్నారు. రాజకీయాల కోసం చేతగాని దివ్యాంగులను వాడుకోవడం మంచి పద్ధతి కాదన్నారు.ని వాలంటీర్ల చేత బలవంతంగా వైసిపి నాయకులు రాజీనామాలు చేయిస్తున్నారని ఆరోపించారు. వారి డ్రామాలు వాలంటీర్లు గమనించాలని ఎన్నికల ప్రచారంలో పాల్గొనడానికి ఇది ప్రధానంగా ఉపయోగించుకోవడానికి వైసిపి నాయకులు కుట్రలు చేస్తున్నారని అన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, గురువారం 4, ఏప్రిల్ 2024

విలువైన భూమిలో ఇష్టారాజ్యంగా నిర్మాణాలు

చోద్యం చూస్తున్న రెవిన్యూ అధికారులు

విశాలాంధ్ర, పెనుకొండ : పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని సర్వేనెంబరులో 668 లో విలువైన ప్రభుత్వ భూమి ఉంది.. అందులో కొంతమంది నిరుపేదలమని వారికి ఇష్టారాజ్యంగా వచ్చినట్లు వారే మార్కింగ్ వేసుకొని పునాదులు తవ్వుకుంటూ పునాదుల నిర్మించుకుంటున్న విలువైన భూమిని కాపాడవలసిన రెవెన్యూ సిబ్బంది చోద్యం చూస్తున్నారు, అని అందులో కొంతమందికి పొజిషన్ సర్టిఫికెట్లు మరియు ఇంటి పట్టాలు ఇచ్చిన లబ్ధిదారులు పోయి ఈ స్థలం మాది అంటే మీరు పట్టాఫారం తీసుకురండి అది మంచిదా కాదా మేము తెలుస్తామని దౌర్జన్యంతో వ్యవహరిస్తున్నారని.. ఈ విషయమై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని విలువైన ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతున్నారు ప్రభుత్వ భూమికి ఎదురుగా ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణంలో ఉండగా ఆ భూమి విలువైనదిగా మారింది. ఈ విషయమై వివరణ .. మండల తహసీల్దార్ విజయరామరాజును వివరణ కోరగా ఎవరు ఆ భూమిలోకి ప్రవేశించకూడదని ఎన్నిసార్లు చెప్పినా మేము ఎన్నికలవేళ పనులలో నిమగ్నమై ఉన్నందున వారుసెలవు దినాలలో అందుబాటులో లేని రోజులలో వారు పనులు చేసుకుంటున్నారని మేము చాలా రోజులపాటు ఆ భూమిని కాపాడుకుంటూ వస్తున్నామని ఎవరైనా ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం చేసిన యెడల వారి మీద కేసులు బనాయించి వెంటనే మా భూమిలోకి ఎవరూ ప్రవేశించకుండా చర్యలు తీసుకొని పునాదులు పూడ్చివేసి భూమిని స్వాధీనం చేసుకుంటామని తెలిపారు.

బాల్య వివాహాల నివారణకు కృషి చేయాలి

ఐసీడీఎస్ పీడీ లక్ష్మి కుమారి

విశాలాంధ్ర-కొత్తచెరువు: బాల్య వివాహాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా ఐసీడీఎస్ పీడీ లక్ష్మి కుమారి, పుట్టపర్తి డిఎస్పి శ్రీనివాసులు తెలిపారు. మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొత్తచెరువులోనే ఆర్టీడీ కార్యాలయంలో సమావేశాన్ని బుధవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఆంధ్రప్రదేశ్ బాల్య వివాహాలు చేయడంలో ప్రథమ స్థానంలో ఉన్నదని సర్వేలు కూడా వెల్లడించాయన్నారు. జీవో నెంబర్ 31. 39 ద్వారా బాల్య వివాహాల నిరోధిక అధికారులు ఎక్కువ చేర్చడం జరిగిందని, ఈ వివాహాల గురించి వాటి నిర్మూలనకు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించా లన్నారు. పిల్లలకు చిన్న వయసులోనే వివాహాలు చేయడం ద్వారా శారీ వృద్ధి కూడా ఉండదన్నారు. పరువు ప్రతిష్టల కోసం మన పిల్లలకు వివాహాలు చేస్తున్నామన్నారు. ఇలాంటి వివాహాలు చేయడం చట్టరీత నేరమన్నారు. ఎవరైనా వివాహాలు చేస్తే 1098కి 100కి ఫోన్‌చేసి సమాచారం అందచేయాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధికారులు, సుబ్బారెడ్డి, శివరంక ప్రసాద్, మహేష్, నాగలక్ష్మి, మురళీధర్, రాజకుమార్, సునీత, సుధాకర్, మరియు ఐసిడిఎస్ సూపర్వైజర్లు, పాల్గొన్నారు.

ఎన్నికల సిబ్బందిని ఆన్ డ్యూటీగానే పరిగణించాలి

విశాలాంధ్ర-పెనుకొండ: ఎన్నిక విధులలో భాగంగా పాఠశాల మొత్తం సిబ్బందికి నేడు, రేపు జిల్లా వ్యాప్తంగా పిఓ, ఏపీవో లకు శిక్షణను నిర్వహించడం జరుగుతున్నది. ఇందులో భాగంగా హాజరైన వారికి ఆన్ డ్యూటీగానే పరిగణించాలి తప్ప కంపెన్సేటివ్ సెలవుగా పరిగణించ కూడదని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ శ్రీ సత్య సాయి జిల్లా ప్రధాన కార్యదర్శులు సుధాకర్ డిమాండ్ చేశారు. ఎలక్షన్ ట్రైనింగ్ రోజును మరొక సెలవు దినాల్లో పనిచేయాలని చెప్పడం ఎన్నికల కమిషన్ నిబంధనలకు విరుద్ధం. కాబట్టి కంపెన్సేటివ్ సెలవును ఎత్తివేయాలని కోరుతూ శ్రీ సత్యసాయి జిల్లా యూటీఎఫ్ పక్షాన స్థానిక సబ్ కలెక్టర్ శ్రీ అపూర్వ భరత్‌కి వినతిపత్రం అందజేశారు. సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ స్పందిస్తూ ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లి న్యాయం చేసేవిదంగా చూస్తామని తెలియచేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి నరేష్, నారాయణస్వామి గంగాధర్ శేషాద్రి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీటీ సంస్థ సేవలను గుర్తించాలి

- ఎమ్మార్పీఎస్ నాయకులు

విశాలాంధ్ర-ఉరవకొండ : నిత్యం కరువు కాటకాలకు గురవుతున్న అనంతపురం జిల్లాలో ప్రభు త్వానికి సమాంతరంగా సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఆర్డిటి సంస్థ సేవలను గుర్తించి ఆ సంస్థ సేవలు యధావిధిగా కొనసాగడానికి సంస్థను రెన్యువల్ చేయాలని యంఆర్‌పియస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మీనుగరాజు, జిల్లాప్రధానకార్యదర్శి కౌకుంట్ల రవి పేర్కొన్నారు. బుధవారం రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు సహచైర్మెన్ మాంచు పెర్రర్‌ని ఎమ్మార్పీఎస్ నాయకులు కలిసి ఆర్డిటి సంస్థను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెన్యువల్ చేయకుండా ఇబ్బంది పెడుతున్న విషయం గురించి చర్చించడం జరిగిందన్నారు. అనంత పురం, కర్నూలు జిల్లా తో పాటు తెలంగాణ లోని కొన్ని జిల్లలలో అనేక సంవత్సరాలుగా పేదలకు విద్య,వైద్యం, ఉపాధి, గృహ నిర్మాణం చేస్తూ దేశంలోనే అగ్రగామి స్వచ్ఛందసంస్థగా పేరు తెచ్చుకుందని పేర్కొన్నారు. అరవై సంవత్సరాలుగా నిరాటంకంగా పనిచేస్తున్నటువంటి సంస్థను ఇప్పటి ప్రభుత్వాలు కావాలనే పనిచేయనీయకుండా ఇరుకున పెట్టాలని చూస్తున్నాయి దీని వల్ల పేద ప్రజలకు అందవలసిన సేవాకార్యక్రమా లకు ఆటంకం ఏర్పడేలాగా ఉందని సంస్థ చేస్తున్న కార్యక్రమాలను అలాగే కొనసాగేలా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వాలు స్పందించకుంటే మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తరుపున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చేవరకు మా ఆందోళనలను ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రాయంపల్లి వెంకటేష్, రాంపురం చెన్నప్ప, తాలూకా కౌకుంట్ల సురేష్ పాల్గొన్నారు.

ఏపీజిఎల్ఐ సమస్యలను తక్షణమే పరిష్కరించండి ..

- ఎస్‌టీయూ నాయకులు

విశాలాంధ్ర-ఎన్‌పికుంట : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జీవిత బీమా నందు ఉపాధ్యాయుల నెలవారీ ప్రీమియంలు జీతాల నుండి చెల్లింపులు జరుగు తున్నా చాలా నెలలు జమకాలేదని, మిస్సింగ్ క్రెడిట్ క్రింద చూపిస్తున్నా యని, కొత్త బాండ్లు మంజూరు కావడంలేదని వెంటనే మిస్సింగ్ క్రెడిట్స్ జమచేసి కొత్త బాండ్లు మంజూరు చేయాలని ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు హరి ప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు నిర్వహించిన ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆన్లైన్ సేవలు ప్రారంభమైన 2013-14 సంవత్సరం నుండి నెలవారి ప్రీమియం చెల్లింపులు మాత్రమే ఏపీజీఎల్ఐ సైట్లో అందుబాటులో ఉండడం, అంతకుముందు సంవత్సరాల నెలవారీ జమ చేసిన ప్రీమియం చెల్లింపులు అందుబాటులో లేకపోవడంతో మిస్సింగ్ క్రెడిట్స్ కోసం కార్యాలయాల చుట్టూ ఉపాధ్యాయులు తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఒక్కో ఉపాధ్యాయునికి 10 నుండి 20 నెలల ప్రీమియం జమ కాకపోవడంతో ఉపాధ్యాయులు ఆందోళనలో ఉన్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జీవిత బీమా శాఖ వారు పాలసీదారుల ప్రయోజనాల రీత్యా ఏపీ జి ఎల్ ఐ సేవలను క్రమబద్ధీకరించి, పాలసీ వివరాలు, స్వీకరించిన చందాలు, తీసుకున్న లోన్ వంటి వివరాలు అప్డేట్ చేసామని, ఈ డేటా ధృవీకరణ మరియు నిర్ధారణ కోసం నిధి పోర్టల్ లో ప్రతి ఉద్యోగి లాగిన్ లో అందుబాటులో ఉంచామని ఏవైనా వ్యత్యాసాలు వున్నట్లయితే, ఈ నెల 30 లోగా ప్రతి ఉద్యోగి ధృవీకరణ చేయాలని ఆ శాఖ వారు నోటీసు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నూతనంగా అప్లై చేసిన బాండ్లు డి డి ఓ పరిధిలోని నిధి పోస్టర్ నుండి ఉపాధ్యాయులకు అందుబాటులోకి తెస్తామని చెబుతున్నా అది ఇంతవరకు ఆచరణలోకి రాలేదని కొత్త బాండ్ల కోసం ఉపాధ్యాయులు సంవత్సరాల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. తక్షణం ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయుల మిస్సింగ్ క్రెడిట్స్ జమచేసి కొత్త బాండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా గౌరవ అధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ భోజన తర సిబ్బందికి జేఎల్ పదోన్నతులు కల్పిస్తుండగా అర్హులైన స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతులు ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. వెంటనే స్కూల్ అసిస్టెంట్లకు జెఎల్ ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ టి యు జిల్లా గౌరవ అధ్యక్షులు రామాంజులు, జిల్లా కార్యదర్శి రమణ నాయక్, ఉపాధ్యాయులు మురళి, సందీప్,రిజ్వానుల్లా, ఖాన్ షఫీ, షరీఫ్, సుదర్శన్ గోపాల్ పాల్గొన్నారు.

టీడీపీలోకి పెరుగుతున్న వలసలు

విశాలాంధ్ర-పెనుకొండ : పరిగి మండలం శీగుపల్లి గ్రామం నుండి వైసీపీ పార్టీ వీడి 15 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి చేరాయి. వీరికి పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ గారి భర్త వెంకటే శ్వరరావు పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మండల పరిధిలోని గుట్టురు గ్రామానికి చెందిన పలువురు ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ ఆధ్వర్యంలో పార్టీలోకి చేరారు. రొద్దం మండలంలోని నారా నాగేపల్లి గ్రామానికి చెందిన పలువురు వైసీపీని వీడి తెదేపా కండువా కప్పుకున్నారు అలాగే అనేకమంది ఆమెకు సంఘీభావం తెలుపుతూ తెలుగుదేశం పార్టీకి అండగా ఉంటామని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ విజయఢంకా మోగించేలా స్థానికంగా పనిచేస్తామని చెప్పారు.

టీడీపీ నుంచి వైసీపీలోకి చేరిక

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో పరిగి మండల పరిధిలోని పెద్ద రెడ్డిపల్లి గ్రామానికి చెందిన 15 కుటుంబాలు వారు టీడీపీ పార్టీని వీడి రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి నియో జకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కే.వి.ఉషాశ్రీచరణ్ భర్త శ్రీ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది. పార్టీలోకి చేరిన వారికి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రిని చేసుకోవడానికి సంక్షేమ సారధిని ముఖ్యమంత్రి సీట్లో కూర్చోబెట్టడానికి అందరూ కలిసికట్టుగా పనిచేసి సంక్షేమాలు కొనసాగించే విధంగా చూసుకుందామని ఆయన తెలిపారు.

బ్యాంక్ మేనేజర్‌ను దుర్భాషలాడిన కేసులో వ్యక్తికి ఆరు నెలల జైలు శిక్ష

విశాలాంధ్ర-బుక్కపట్నం : మండల కేంద్రంలో భారతీయ స్టేట్ బ్యాంక్ మేనేజర్‌ను అసభ్య పదజాలాలతో దుర్భాషలాడిన కేసులో గూనిపల్లికి చెందిన కేశవరెడ్డి అనే వ్యక్తికి ఆరు నెలల జైలు శిక్ష, పదివేల రూపాయల జరిమానా విధించినట్లు ఎస్ఐ సురేష్‌బాబు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు స్టేట్ బ్యాంకులో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీహరి కుమార్‌పై 2012వ సంవత్సరం సెప్టెంబర్ నెలలో క్రాఫ్ లో నిమిత్తమై కేశవరెడ్డి అనే వ్యక్తి మేనేజర్ ఛాంబర్‌లోకి వెళ్లి నానా దుర్భాషలాడుతూ అసభ్య పదజాలాలతో దూషించినందుకు గాను బ్యాంక్ మేనేజర్ సదరు వ్యక్తిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, అప్పటి ఎస్సై రాజేష్ కేసు నమోదు చేసి చార్జి సీటు దాఖలు చేశారు. ఈ కేసులో పుట్టపర్తి జడ్జ్ రాకేష్ ఐదుగురు సాక్షులను విచారించి నిందితు లను పబ్లిక్ ప్రాసిక్యూటర్ నగేష్ వాదనలతో ఏకీభవించి కేశవరెడ్డికి, బుధవారం ఐదు నెలల జైలు శిక్ష పదివేల రూపాయల జరిమానా విధించి నట్లు ఎస్సై తెలిపారు.

అమలు కాని ఎన్నికల నియమావళి

పూజారిపల్లిలో విద్యుత్ స్తంభానికి ఏర్పాటుచేసిన పోస్టర్..

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని కొంకల్లు గ్రామపంచాయతీ పరిధిలో గల పూజారిపల్లి గ్రామంలో రాజకీయ పార్టీలకు సంబంధించిన పోస్టర్లను తొలగించడంలో అధికారులు విఫలమవుతున్నారు. ఈ గ్రామంలో విద్యుత్ స్తంభాలకు వేలాడుదీసిన రాజకీయ పార్టీల పోస్టర్లను తొలగించకుండా అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న తీరు పలు విమర్శలకు తావిస్తోంది. ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అధికారులు చొరవ తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వాన్ని ఎన్నుకోవడంలో యువత కీలక పాత్ర పోషించాలి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : బాధ్యతాయుతమైన ప్రభు త్వాన్ని ఎంచుకోవడంలో యువత కీలకమైన పాత్ర పోషించాలని అనంతపురం అర్బన్ తాసిల్దార్ శివరాంరెడ్డి పిలుపునిచ్చారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో ఓటర్ అవగాహనపై ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎన్నికలు జరుగుతున్నాయని, ఇందులో యువత కీలకమైన పాత్ర పోషించాలంటే ముందుగా ఓటర్ గా నమోదు చేసుకోవాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో మీ ఓటు వేయడంతో పాటు, ప్రతి విద్యార్థి కనీసం పది మందికి ఓటు గొప్పతనం గురించి తెలియజేసి వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా చూడాలని పేర్కొన్నారు. మీ ప్రాంతంలో ఎవరైనా ఓటు కోసం ప్రలోభం చేస్తున్నట్లయితే వారి వివరాలతో పాటు ఫొటోలను కూడా ఎన్నికల యాప్‌లో నమోదు చేయడం ద్వారా ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధంగా జరిగేలా చూడాలని యువతను కోరారు. ప్రిన్సిపల్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ ఓటు అనే ఆయుధం ద్వారా సమర్థవంతమైన నాయకుడిని ఎంచుకోవా ల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు.

అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థి నవోదయ పాఠశాలకు ఎంపిక

విశాలాంధ్ర-గుడిబండ: గుడిబండ మండలం మోరబాగాల్ గ్రామానికి చెందిన రేణుకమ్మ జగదీష్‌ల కుమారుడు రొళ్ల అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతూ 9వ తరగతి నవో దయ పాఠశాలకు ఎంపికైనట్లు లేపాక్షి నవోదయ పాఠశాల ప్రిన్సి పాల్ తెలిపినట్లు విద్యార్థి తల్లిదండ్రులు తెలిపారు. విద్యార్థి తల్లిదం డ్రులు అంబేద్కర్ పాఠశాల ప్రిన్సిపాల్ మైలారప్ప అలాగే పాఠశాల సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

పింఛన్ల కోసం ఎదురుచూపులు

విశాలాంధ్ర-కొత్తచెరువు : సామాజిక పింఛన్ల కోసం లబ్ధి దారులు ఎదురుచూపులు. ప్రతినెలా ఒకటవ తేదీ ప్రభుత్వం వృద్ధు లకు వికలాంగులకు వితంతువులకు వాలంటరీల ద్వారా పంపిణీ చేసేవారు అయితే ఎన్నికల కోడ్ ఉన్నందువలన వాలంట రీలు పెన్షన్లు అందజేయకూడదని, ఎన్నికల కమిషనర్ ఆదేశాలు ఇవ్వడం తో సచివాలయ సిబ్బంది ద్వారా సచివాలయాల వద్ద వీటిని 3వ తేదీ నుండి పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో లబ్ధిదా రులు సచివాలయం దగ్గరికి వచ్చి ఉదయం నుండి మధ్యాహ్నం వరకు వేచి చూసి వెనుతిరిగి వెళ్లారు. వీరికి సమా ధానం చెప్పే వారు కూడా కరువయ్యారు. ప్రభుత్వం ఏమో పింఛన్ల మొత్తాన్ని బ్యాంకుల్లో జమ చేశామని చెబుతున్నది కానీ బ్యాంకుల్లో అది జమ కాకపోవడంతో ఈ పంపిణీకి జాప్యం జరుగుతున్నది ఇప్పటికైనా ఉన్నతాధికారు స్పందించి తక్షణమే వీటిని పంపిణీ చేసేతట్లు చీరలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పింఛన్ల పంపిణీ జాప్యానికి ప్రభుత్వానిదే బాధ్యత

... వాలంటీర్ల మీద సాకులు, ప్రతిపక్షాలపై బురద జల్లడం ఏమాత్రం తగదు

... సీపీఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు మండిపాటు

విశాలాంధ్ర-పెనుకొండ: పట్టణంలో బుధవారం సిపిఐ డివిజన్ కార్యదర్శి, శ్రీరాములు పాత్రికేయులతో మాట్లాడుతూ పెన్షన్ల పంపిణీ జాప్యానికి ప్రభుత్వమే కారణమని విమర్శించారు. మండల వ్యాప్తంగా 7 346 మంది లబ్ధిదారులు ఉండగా 1వ తారీఖున ఇవ్వాల్సిన పెన్షన్లు 3వ తారీకు కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేకపోతున్నదని, వాలంటీర్ల మీద సాకులు చెప్పడం ప్రతిపక్షాలపై బురద జల్లడం అధికార పార్టీకి అలవాటైందన్నారు. 3వ తేదీ అయిన రాష్ట్ర ప్రభుత్వం అవ్వ తాతలకు ఇవ్వాల్సిన పెన్షన్ల మొత్తం మండలాల వారీగా జమ కాక పంచాయతీ కార్యదర్శులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. పెన్షన్ల పంపిణీకి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూడకుండా ఇతరుల మీద నెపం నెట్టడం మంచిది కాదన్నారు. ఇంతవరకు నగదు జమ కాక పంచాయతీ కార్యదర్శి తలలు పట్టుకుంటే.. రాష్ట్ర ప్రభుత్వమేమో 3వ తారీఖున ఇస్తామని సచివాలయం దగ్గర ఇస్తామని ఆర్భాట ప్రకటనలు చేస్తున్నారే తప్ప నిధులు జమ చేయడం లేదని, ఈ తప్పును రాష్ట్ర ప్రభుత్వం సరిచేసుకోకుండా ఇతరులపై నెట్టడం అవ్వ తాతలను వికలాంగులను వృద్ధులను ఏడిపించడం మంచిది కాదన్నారు. వారి ఓటు బ్యాంకును మలుచుకోవడానికి వారిలో ప్రతి పక్షాల మీద ద్వేషం పుట్టడానికి కావాలనే ఆలస్యం చేస్తున్నదని ఆరోపించారు. త్వరగా నిధులు జమ చేసి పంపిణీ చేస్తే సమస్య ఉండదన్నారు. రాజకీయాల కోసం చేతగాని దివ్యాంగులను వాడుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. వాలం టీర్ల చేత బలవంతంగా వైసిపి నాయకులు రాజీనామాలు చేయిస్తున్నారని ఆరోపించారు. వారి డ్రామాలు వాలంటీర్లు గమనించాలని ఎన్నికల ప్రచారంలో పాల్గొనడానికి ఇది ప్రధానంగా ఉపయోగించుకోవడానికి వైసీపీ నాయకులు కుట్రలు చేస్తున్నారని అన్నారు.

పింఛన్ డబ్బుల కోసం సచివాలయం వద్ద వృద్ధుల పడిగాపులు

... పింఛను డబ్బుల కోసం వేచివున్న వృద్ధులు

విశాలాంధ్ర-శింగనమల : మండల కేంద్రంలోని సచివాలయం వద్ద పలువురు వృద్ధులు,వికలాంగులు, వితంతువుల, పింఛన్ డబ్బుల కోసం పడిగాపులు కాస్తున్నారు. ఈనెల మూడవ తేదీ వాలంటీర్లు కాకుండా సచివాలయ ఉద్యోగులే సచివాలయాల వద్ద పింఛన్లు పంపిణీ చేస్తారని అధికారులు తెలిపారు. ఉదయం నుండే వృద్ధులు సచివాలయాల వద్ద పించన్ డబ్బుల కోసం ఎదురుచూస్తూ కూర్చున్నారు. రెండో తేదీ రాత్రి వరకు బ్యాంకుల వద్ద ఎదురుచూసిన డబ్బులు రాలేదని, బ్యాంకులో నుండి తమ చేతికి డబ్బులు రాగానే పింఛన్లు పంపిణీ చేస్తామని సచివాలయ ఉద్యోగులు అంటున్నారు, ప్రతినెల 1వ తేదీ ఉదయం ఐదు గంటలకే ఇంటి వద్దనే పింఛన్ తీసుకునే వృద్ధులు వికలాంగులు ఏప్రిల్ నెల పింఛన్ తీసుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, బ్యాంకుల నుండి పింఛన్ డబ్బులు చేతికి అందిన తర్వాత పెన్షన్ పంపిణీ తేదీ నిర్ధారించి ఉంటే బాగుండేదని ఎట్టకేలకు మండల కేంద్రంలో మధ్యాహ్నం 12 గంటల నుండి పింఛన్ పండుటాగులకు పంచారు, మండల వ్యాప్తంగా ఉన్న సచివాలయాలలో గురువారం ఉదయం నుండి పింఛన్ పంపిణీ చేయనున్నారు. ఈ ఎండలకు పింఛన్ కోసం వచ్చిన పండుటాకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.